నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

మంగళవారం 7 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 7, 2023 | PEDDAPALLI | 3



విద్యుత్ వెలుగుల్లో ఎల్లమ్మగుండమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్

చివరిదశలో పెద్దపల్లి-కూనారం ఫ్లైఓవర్

నీరుకుల్ల వాగుపై నిర్మించిన వంతెన

..మధ్యపేజీలో

# మంత్రపురి.. ప్రగతి సిరి



సీసీరోడ్డు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు

మంథనిలోని బస్టాండ్ ఏరియా చౌరస్తా

ముత్తారం మండలం ఖమ్మంపల్లి మానేరుపై నిర్మించిన వంతెన

- కాంగ్రెస్ హయాంలో కల్లోలం
- బీఆర్ఎస్ పాలనలో సౌభాగ్యం
- బ్రిడ్జిలు, రహదారుల నిర్మాణం
- కాళేశ్వర నిర్మాణంతో మంథని ఖ్యాతి విశ్వవ్యాప్తం
- డబుల్ బెడ్రూం ఇండ్లతో సొంతింటి కల సాకారం
- కాటారం రెవెన్యూ డివిజన్, రామగిరి, పల్మెల మండలాల ఏర్పాటు
- తీరిన ఇక్కడి ప్రజల కష్టాలు

..మధ్యపేజీలో

మంథని నుంచి ఎందరో రాజకీయ దురంధరులు ప్రాతినిథ్యం వహించారు. ఎంతో ఉన్నతస్థాయికి చేరారు. కానీ, ఇక్కడి వారి బాగోగులు పట్టించుకోలేదు. ప్రజలు వానకాలం వచ్చిందంటే బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి అటవీ, వాగులు, వంకల మధ్యే సహజీవనం చేసేవారు. మండలకేంద్రాలకు కూడా రవాణా సౌకర్యం లేక ఎందరో గర్భిణులు ప్రసవ వేదనతో వాగులు, వంకలు దాటలేక.. సకాలంలో వైద్యం అందక మృత్యువాతపడ్డ పరిస్థితులు నేటికీ కండ్లముందు కదలాడుతున్నాయి. ఇలా దశాబ్దాలుగా నరకం అనుభవించిన ప్రజలకు తెలంగాణ సిద్ధించిన తర్వాత వీరి కష్టాలు ఒక్కొక్కటిగా తీరుతున్నాయి. 2014 తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో విద్య, వైద్యం, సాగు, తాగునీరు, రవాణాతో పాటు మౌళిక వసతుల కల్పనతో ఒకప్పటి మంత్రపురి.. ప్రస్తుతం ప్రగతి సిరిగా మారిపోయింది. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ మంథని నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం..

- పెద్దపల్లి, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ)



# పెద్దపల్లి.. అభివృద్ధి పరవళ్లు

- 2017లో జిల్లాగా అవతరణ
- నాటి పెద్ద'పల్లె' ..నేటి పెద్దపల్లి
- రహదారుల విస్తరణతో మారిన రూపురేఖలు
- సెంట్రల్ లైటింగ్‌తో జిగేల్ మంటున్న వీధులు
- భగీరథతో ఇంటింటికీ తాగునీరు
- సుందరంగా ఎల్లమ్మ గుండమ్మ చెరువు
- చేరువైన పాలనతో నిశ్చింతగా ప్రజలు

విరివిగా నిధులు.. వేగంగా పనులు

ఉమ్మడి పాలనలో కనీస వసతుల్లేక వెలవెలబోయిన పెద్దపల్లి స్వపరిపాలనలో కొత్త సొబగులు అద్దుకున్నది. విరివిగా నిధులు వస్తుండడంతో వేగంగా పనులు జరుగుతుడడంతో ప్రగతి పరవళ్లు తొక్కుతున్నది. నాటి పెద్దపల్లె నేడు జిల్లాగా మారడంతో.. పాలన చేరువై, ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజానీకం నిశ్చింతగా బతుకుతున్నది. విస్తరించిన రహదారులతో తళతళలాడుతున్నది. జిల్లా కేంద్రం సెంట్రల్ లైటింగ్ వెలుగుల్లో జిగేల్‌మంటున్నది. డివైడర్లలో తీరొక్క మొక్కలతో హరితశోభను సంతరించుకున్నది. ఎల్లమ్మ గుండమ్మ చెరువు సుందరంగా రూపుదిద్దుకున్నది. పట్టణం నడిబొడ్డున సువిశాలమైన సమీకృత కలెక్టరేట్ కొలువుదీరింది. మెరుగైన వసతులతో అందుబాటులోకి వచ్చిన దవాఖాన పట్టణవాసుల వైద్యానికి భరోసా ఇస్తున్నది.

- పెద్దపల్లి, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ)

# కేసీఆర్ సభకు కదిలిరండి

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- నియోజకవర్గ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రవీందర్‌సింగ్‌తో కలిసి ఏర్పాట్ల పరిశీలన

.. 9లో



పెద్దపల్లి: మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, చిత్రంలో రవీందర్‌సింగ్



మంథని: గోదావరిఖని ప్రధాన రహదారి వద్ద సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

# ప్రగతి ప్రదాతకు కృతజ్ఞత చాటండి

- కేసీఆర్ ఆశీర్వాద సభను జయప్రదం చేయండి
- నియోజవర్గ నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో తరలిరావాలి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- సభాస్థలి వద్ద ఏర్పాట్ల పరిశీలన

.. 9లో

# కాంగ్రెస్ వస్తే పైరవీకారులదే రాజ్యం

- గోసపెడుతరు.. ఆగం చేస్తరు
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- అంబారిపేట, గుల్లకోట చెర్లపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్ర
- వివిధ పార్టీల నాయకులకు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానం



వెల్గటూర్: అంబారిపేట ప్రచారంలో చిన్న పిల్లను ఎత్తుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

'కాంగ్రెస్ పాలన మనకు కొత్తనా..? రాష్ట్రాన్ని 60 ఏండ్లు పాలించి చేసింది శూన్యం. ఇప్పుడు ఒక్క అవకాశం అంటూ, ఆరు గ్యారెంటీలంటూ మోసపు హామీలతో వస్తున్నరు. వాళ్లను నమ్మితిమా..? అంతే సంగతులు. తెలంగాణ మరో 50 ఏండ్లు వెనక్కిపోతుందని, మళ్లీ పైరవీలు, గుండాగిరి, దాదాగిరీల రాజ్యం వస్తుంది. గోసపెడుతరు.. ఆగం చేస్తరు.. జాగ్రత్త' అంటూ ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఎండపల్లి మండలం అంబారిపేట, గుల్లకోట, చెర్లపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించగా, మహిళలు మంగళహారతులు, బతుకమ్మలతో ఘన స్వాగతం చెప్పారు. గుల్లకోటలో 150 మంది యువకులు బైక్‌లతో ర్యాలీ తీసి స్వాగతం పలికారు. ఆయాచోట్ల మంత్రి ప్రసంగించారు.

- వెల్గటూర్, నవంబర్ 6



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి

# పన్ను మాఫీ ఘనత బీఆర్ఎస్‌దే

- కేసీఆర్ పాలనలోనే లారీల యజమానులకు న్యాయం
- కళాకారులపై సీఎంకు ఎంతో అభిమానం
- మళ్లీ గెలిపిస్తే అండగా ఉంటా
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

.. 9లో